టూత్‌పేస్టు, బ్రష్షు, పౌడరు, కాటుక, సోపు, దువ్వెన, వగైరా వగైరాలను ఒక బాక్సులో వేసి సూటుకేసులో ఒక మూల సర్దింది పెండ్లి కూతురు లలిత. పెండ్లి కొచ్చిన ఆడంగులంతా ఆ గదిలోనే చేరి ఉన్నారు. ఎవరికి తోచింది వారు మాట్లాడు తున్నారు. లలితని అదే పనిగా పరిశీలి స్తున్న ఒకావిడ అంది: "ఈ కాలం పిల్లలకి ఏం చెప్పక్కర్లేదు. పూర్వం అయితే. . ."

"ఆ. మన కాలంలో అయితే చీర అయినా కట్టుకోవడం చేతకాని వయస్సు ల్లోనే కొంప లేవో మునిగి పోతున్నట్లు ముడి పెట్టేసే వారు. చిన్నతనం. ఏం తెలిసి ఏడిచేది కాదు కాబట్టి అన్నీ . . ." ఇంకొకామె అందుకుని అంది.

"అవునమ్మా! అప్పుడు అలా ఉండేదా? ఇప్పుడు ఇదేం పిదప కాలమో! ముప్ఫయ్యేళ్ళు నెత్తి మీదికి వస్తే కానీ, అక్షింతలు పడటం లేదు." ఒక వనిత ఉవాచ.

"ఆ. కొంత మందికి అప్పటికీ లేదు." ఇంకో కామె మూతి విరిచింది.

"ఈ కాలానికి లలిత చాలా అదృష్ట వంతురాలే. నిదానం అయితే నేం? రాజా లాంటి మొగుడు దొరికాడు." ఇంకో కామె సగం సంతోషంగానూ, సగం ఈర్ష్య గానూ అంది. ఆమెకి ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. వాళ్ళని లలితతో పోల్చుకుంటే అన్ని విధాలా లలిత కన్నా అధికంగానే ఉన్నారు. వాళ్ళు అంద గత్తెలు. పెద్ద అమ్మాయి గ్రాడ్యుయేట్. రెండో అమ్మాయి పోస్టు గ్రాడ్యుయేట్. పెద్ద అమ్మాయి బ్యాంక్‌లో పని చేస్తూంది. చిన్న అమ్మాయి లేడీస్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తూంది. అంతో ఇంతో ఆర్థిక స్తోమతు ఉన్న వారే. అయినా, వాళ్ళిద్దరికీ ఇంకా పెళ్ళిళ్ళు కాలేదు.

లలిత అన్నీ వింటూనే, మౌనంగా తన పని తను చేసుకోంటున్నది. లలిత తల్లి కంగారు కంగారుగా అటు ఒక అడుగు, ఇటు ఒక అడుగు అన్నట్లు వేస్తూంది. ఉన్నట్లు ఉండి గదంతా నిశ్శబ్దమై పోయింది. లలిత ఆశ్చర్యంగా తల ఎత్తి గుమ్మం వైపు చూసింది. పెండ్లి కొడుకు తల్లి. లలితకి ఏం చెయ్యాలో క్షణంలో, సగంలో తోచ లేదు. తన ప్రమేయం లేకుండానే లేచి నిలబడి పోయింది. క్షణంలో కలకలం ప్రారంభ మయింది. అందరూ కలిసి ఆమెగారికి మర్యాద చేయసాగారు.

ఆమె కొన్ని క్షణాలు మౌనంగా ఉండి, వచ్చిన విషయం బయట పెట్టింది. అదేమిటంటే, వాళ్ళ అబ్బాయికి పాత పద్ధతులు అంటే అసలు గిట్టవట. అందుకని తాము పిల్లని ఏకంగా తీసుకుని వాళ్ళ ఇంటికి వెళ్ళుతామని, తిరిగి అమ్మాయి—అల్లుడు ఏ పండుగకో ఇక్క డికి వస్తారని. లలిత తల్లికి పచ్చి వెల క్కాయ గొంతులో పడ్డట్టు అయింది. అచ్చట్లు, ముచ్చట్లు సంగతి ఎలా ఉన్నా, ఇంకా సారె సామాను అనేది ఏమీ కొనలేదు. ఏ మూడో నెలలోనో పంపడం కదా—అప్పుడు కాస్త చెయ్యి వీలు చూచుకుని కొనవచ్చు అనుకున్నారు. ఇప్పుడు ఉన్న పళంగా. . . అంటే?

లలిత తల్లి నెమ్మదిగా ఆ మాటే అన్నారు. పెండ్లి కొడుకు తల్లి ఒక నవ్వులో అంతా తీసి పారేసింది. "మీ రేం కంగారు పడకండి, వదినగారూ! మా వాడితో భాగం పంచుకోవడానికి నాకు ఇంకో కొడుకు లేడు. ఉన్నదంతా వాడికే. నాకు సామాను ముచ్చట ఎక్కువ. అందుకని మా ఇంట్లో ఏ సామానుకి కొరత లేదు. వాళ్ళు వేరే కాపరం వెళ్ళే ప్రసక్తి అసలు ఉండదు. మా కున్న సామానులు చాలు మాకు. వాళ్ళిద్దరూ నూరేళ్ళ పాటు అన్యోన్యంగా కలిసి కాపరం చేస్తే అదే మాకు భాగ్యం." ఆమె అప్రయత్నంగా కళ్ళు వత్తుకున్నారు.

అందరి కళ్ళలోనూ కన్నీరు తిరిగింది. అంతేకాదు, అందరికీ ఎంతో ఆనందం కూడా కలిగింది. మండి పోతున్న ఈ రోజుల్లో ఆడపిల్లలకి పెండ్లి కావడమే చాలా కష్టంగా ఉన్నది. అవుతుందంటే ఒక సంతోషం, అయిన తరవాత వియ్యాల వారిని, పెండ్లి కుమారుని సంతృప్తిపరచలేక వ్యధ. అటువంటి ఈ గడ్డురోజుల్లో పూచికపుల్ల సారె అక్కర్లేదు అన్నారంటే అంతకన్నా అదృష్టం ఇంకేముంటుంది?

అందరికీ ఉత్సాహంగా ఉన్నది. లలిత తండ్రికి ఇంకా ఉత్సాహంగా ఉన్నది. వాళ్ళు వద్దన్నారని మానే స్తానా? ఎప్పుడో చెయ్యి వీలు చూచు కుని, వియ్యాల వారు పరమానందం పొందేటంతటి భారీ సారె పెడతానని ఆయన తనతోటి ఉద్యోగస్థుల దగ్గర ప్రతిజ్ఞ చేశారు.

లలితకి పాతికేళ్ళు వయస్సు. సెవెన్టీ ఫారమ్ సరి అయిన వయస్సు లోనే పాస్ అయింది. తండ్రి కాలేజీలో చేర్పించ నన్నాడు. 'ఈ కాలం పరిస్థితులు బాగా లేవు. నిన్ను చదివించిన కొలదీ పెండ్లి సమస్య విషమంగా పరిణ మిస్తుంది' అని ఆయన ఖరాఖండిగా చెప్పేశారు. లలితకి అది చదవాలి, ఇది చదవాలి అనే ఆశయాలు, ఆదర్శాలు వంటివి ఏమీ లేవు. అందువలన ఆమె తండ్రి మాటలకి పెద్దగా బాధ పడ లేదు. తండ్రి పెండ్లి సంబంధాలు చూడడం ప్రారంభించారు.

అయినా, ఆమె అంతగా ఊహా సౌధా లని పెద్ద పెద్దవిగా నిర్మించుకోలేదు, తండ్రి స్తోమతు తెలిసినది కాబట్టి. 'నాకు తోచడం లేదు?' అని టైపు నేర్చుకోవడం ప్రారంభించింది. టైపు హైయ్యరు, షార్టుహాండ్ లోయరు పాస్ అయింది కానీ, పెండ్లి మాత్రం కుదరలేదు. దగ్గరలోనే ఉండే హిందీ నికేతనుకి వెళ్ళి హిందీ పరీక్షలకి కట్టి పాస్ అయింది, కొన్ని పరీక్షలు. పక్క ఇంటి గదిలో పెట్టిన కుట్టు సెంటరుకి వెళ్ళి టైలరింగు నేర్చుకొంది. కాలక్షేపంకోసం ఇన్నిచేసింది గానీ, పెండ్లిమాత్రం కుదరలేదు. జాబ్ చేస్తానని తండ్రిని అడిగింది. "ఛట్! వీలులేదు" అన్నా రాయన. కానీ, లలితకి ఇరవై ఒకటి వచ్చేసింది. ఆయనలో ఏదో దిగులు ప్రారంభమయింది—అసలు కూతురికి పెండ్లి అంటూ చేయగలుగు తానా? అని. ఈ సారి లలిత జాబ్ చేస్తా నంటే ఆయన సణిగారు గానీ, పెద్దగా అభ్యంతరం పెట్టలేదు. కానీ, ఉద్యోగాలు మాత్రం కాచుకొని కూర్చున్నాయా? ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు కావడం ఎంత కష్టంగా ఉన్నదో, మగవాడికి ఉద్యోగం దొరకడమూ అంత కష్టంగానే ఉన్నది. ఓ పది సంవత్సరాలు క్రితం ఆడపిల్లలకి కాస్త తేలికగానే దొరికేవి, ఇప్పుడు వాళ్ళకి కూడా కష్టంగానే ఉన్నది.

పిల్ల భవిష్యత్తుని అనవసరంగా పాడు చేశానా? అని ఆయన లలితని చూసి నప్పుడంతా అనుకోకుండా ఉండలేక పోతున్నారు. లలిత వయస్సు వారు, లలిత కన్నా పెద్దవాళ్ళు, పెండ్లికాని పిల్లలు తన ఆఫీసులో తనతోబాటు పనిచేస్తూ ఉంటే, వాళ్ళనిచూసి—పిల్లకి పెండ్లి చేయలేక పోయాను, జాబ్‌లోనూ చేర్పియ లేదు... రెంటికి చెడ్డ రేవడ చేశాన కదా! అని ఎప్పుడూ దిగులుపడే వా రాయన.




లలితమాత్రం ఊరికే కూర్చోలేదు. కుట్టు నేర్చుకొంది కదా! వాయిదా పద్ధతి మీద కుట్టు మిషను తీసుకొని దానిమీద రోజుకి మూడు నాలు

# చీకటి వెలుగులు



కుమారి ఆళ్ళ కృష్ణవేణి

కోపం వచ్చింది. అదే నిరుపమా బలవంతం మీదే. కానీ, ఇతను తన గూర్చి ఏమను కుంటున్నాడు? లలిత తల వంచుకుని తన చేతి గోళ్ళకి ఉన్న ఎర్ర రంగుని చూసుకుంటూ ఆలోచించ సాగింది.

సత్యప్రసాదు లలిత ఎరుపు వర్ణంతో కంది ఉన్న ముఖాన్ని చూడగానే తన పొరపాటుని గ్రహించుకుని కొంచెం శాంత అయ్యాడు.

"సాయంకాలం భోజనం చేయ లేదా?" ఎంతో మృదువుగా అడిగాడు.

లలితకి దుఃఖం గొంతు వరకూ వచ్చేసింది. అందుకని తల వంచుకునే తలని అడ్డంగా ఊపింది.

సత్యప్రసాద్ జరిగింది గ్రహించు కుని పశ్చాత్తాప పడ్డాడు మదిలోనే. "అలా కుర్చీలో కూర్చోండి! మీతో మాట్లాడాలి" అన్నాడు ఎంతో మర్యాదగా.

లలిత ఉలిక్కి పడింది ఆ మన్ననకి, మర్యాదకి.

"కూర్చోండి." బలవంతం ఎక్కు వౌతుంది.

లలిత నాలు గడుగులు నెమ్మదిగా వేసి కుర్చీలో తల వంచుకుని కూర్చుంది. తన చేతులే తనకి కొత్తగా కనిపించ సాగాయేమో, అదే పనిగా వాటి వేపే చూచుకుంటున్నది.

"ఈ గదిలో ఎవరో పాలు పండ్లు కూడా పెట్టారు. బహుశా మీరు భోజనం చేయకుండా నిద్ర పోతున్నా రనేమో? తీసుకోండి." అతను అన్నాడు.

ఆమె కదల లేదు. తనే ముందు కొచ్చి వాటిని టేబుల్‌కి ఆ చివర కూర్చున్న ఆమె ముందుకి జరిపి, తాను కూడా కుర్చీ జరుపుకుని కూర్చుంటూ, "తీసుకోండి" అన్నాడు మరల.

లలితకి కంగారుగానూ, అయో మయంగానూ ఉంది చెమటలు కారు తున్నాయి. చేతులు వణుకు తున్నాయి. పళ్ళు బిగించుకుని తల వంచుకునే నెమ్మదిగా అంది· "తిండి కేం తొందర వచ్చింది కానీ, మీ రేదో మాట్లాడా లన్నారుగా?"

కొన్ని నిమిషాల ఆ గదిలో మౌనం రాజ్యం చేసింది.

లలిత ధైర్యంగా తల ఎత్తి అతని వేపు చూసింది.

అతను గొంతు సవరించుకుని తల వంచుకుని నెమ్మదిగా పాఠంలా అప్ప జెప్ప సాగాడు. "మీరూ చదువుకొన్న వారు. లోకజ్ఞానం ఉన్నవారు. మంచి చెడు మీకు తెలిసే ఉండి ఉంటుంది. నన్ను తప్పక అర్థం చేసుకో గలరనే ధైర్యం తోనే మీతో మాట్లాడు తున్నాను. . ."

తల వంచుకుని పిల్చిలో ఒదిగి కూర్చున్న లలిత నిటారుగా కూర్చుని గుడ్లు అప్పగించి అతని వేపే చూస్తూ అతను చెప్పేది వినసాగింది.

"మనసులు కలవని శరీరాలు కలిసినా ప్రయోజనం లేదనేది నా నిశ్చితాభి ప్రాయం. మనస్సుకి ప్రాధాన్యం ఇచ్చే వారిలో నేను మొదటి వాడిని. రెండు హృదయాలు నిండుగా, నిర్మలంగా, ఆనందంగా మాట్లాడుకొంటే కలిగే ఆనందం యాంత్రికంగా రెండు శరీరాలు కలవడంలో ఉండదు అనేది నా వాదన. పిడివాదం మాత్రం కాదు. నేను మా ఆఫీసులోని ఆన్యకులస్థురాలిని గాఢంగా ప్రేమించాను. ఆమెనే పెండ్లి చేసుకోవాలన్నదే నా ప్రగాఢ వాంఛ. కానీ, ఈ వంశానికి నేనొక్కడినే అయి పోవడం వలన అమ్మా, నాన్నల కన్నీటికి తల వంచక తప్పలేదు. నేను మిమ్మల్ని మరిచిపోయి మీతో కాపరం చేయ. . . లేను, తాళి అయితే కట్ట గలిగాను కానీ... నన్ను క్షమించండి. లోకానికి మనం భార్య భర్తలం. కానీ. . . మీరు నా నుండి ఏమీ ఆశించవద్దు. నన్ను అర్థం చేసుకోండి, ఇదే నేను చెప్పుకోవా లన్నది."

లలిత సహజంగా, వెడల్పుగా ఉండే తన నేత్రాలని ఇంకా విశాలంగా చేసి అతని మాటలు వినసాగింది.

అతను చెప్పడం అయిపోయింది. ఇక తన కర్తవ్యం తీరిపోయింది అన్నట్లు మంచినీళ్ళ గ్లాసులో వేలుని ముంచి, టేబుల్ మీద గీతలు గీయసాగాడు. అతను తల ఎత్తి లలిత వేపు చూడడం లేదు. చూసి ఉంటే, అతను ఆ పిచ్చి గీతలు అంత నిర్విచారంగా గీయగలిగే వాడే కాదు! కనీసం శ్వాస పీల్చి వదులు తున్న శబ్దంకూడా లలిత వేపు నుంచి రాకపోవడంతో అతను మౌనాన్ని భరించ లేను అన్నట్లు—"నా అభిప్రాయాన్ని అర్థం చేసుకుంటారు కదూ?" అన్నాడు దీనంగా.

"ఆహా! ఎందుకు అర్థం చేసుకోను? చదివింది తెలుగే. మీరు చెప్పిందికూడా తెలుగులోనే కాబట్టి ప్రతి అక్షరం ముక్క అర్థం అయింది."

సత్యప్రసాద్ లలిత కంఠం లోని వ్యంగ్యం తీవ్రతని విని షాక్ తిన్నట్లు లలిత వేపు చూడసాగాడు.

"కానీ, సత్యప్రసాదుగారూ! ఇది భారత దేశం. పురాతన భారత దేశం అయినా, దీనిలో కొంత నవీనత ఉంది, కొంత సనాతనత్వం ఉంది. మగవాడు ఎదిగాడు కాబట్టి పూర్వ కాలం మగాళ్ళలా చవటల్లా (ఈ మాట వినగానే సత్యప్రసాదు కమ్చీ దెబ్బ తిన్న వాడిలా తుళ్ళి పడ్డాడు)—అమ్మ


హృదయపూర్వక స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలు

# నానబెట్టిన ఆహార ధాన్యాలను రుబ్బు మెషినులు

## (SOAKED FOOD GRAINS GRINDING MACHINES)



* మా మినీ రకం గ్రైండర్లను మీ ఇంట్లో అమర్చుకొనండి. ఇవి ఇళ్ళలో వాడకానికి ప్రత్యేకంగా తయారుచేయబడినవి. మోటారుతోసహా గ్రైండరు ఖరీదు రు. 1,600/–లు మాత్రమే. నెలసరి విద్యుచ్ఛక్తి బిల్లు రు. 2/– ల లోపలే ఉంటుంది.
* హోటళ్ళు, హాస్టళ్ళు, కాంటీన్లకు వేరు వేరు నమూనాలు ఒంటి గ్రైండరువి, జంట గ్రైండర్లవి ఉన్నవి.
* ఈ గ్రైండర్లను వ్యాపార నిమిత్తములకుకూడ పెట్టుకొనవచ్చును. వీటితో నిరుద్యోగులు ఇంటివద్ద నుండే మంచి ఆదాయము పొంద గలరు.
* చిక్కు పెట్టకుండ పనిచేసేట్లు మంచి గ్యారంటీతో అమ్మబడుతున్నవి.

మేము రోటరీ నూనె మరలు, ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు, పిండి మరలు, మిరపపొడి మెషినరీ, సేమ్యా మెషినరీ, కాఫీగింజల గ్రైండర్లు మరియు రోస్టర్లు, పాప్‌కారన్ మెషినులు, ఉర్లగడ్డ చిప్స్ తయారుచేయు మెషినులు, మీగడతీయునవి, వేరుశనగ పొట్టు తీయునవి, ఎలెక్ట్రిక్ మోటార్లు వగైరా కూడ సప్లయి చేయుచున్నాము. ఈ మెషినులను మేము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు స్వయం ఉపాధి పథకముల ద్వారా సప్లయి చేయుచున్నాము.

*బూటకపు ఏజంట్లవల్లను, మాయ కంపెనీలవల్లను మోసపోకండి. సరాసరి మాతో వ్యవహరించండి.*

*వివరాలకు వ్రాయండి లేదా విచ్చేయండి:*

## శ్రీ బాలాజీ మిల్ స్టోర్స్,

ఫోన్లు: షోరూం: 77327 నివాసం: 78103

**145/ఏ, రాష్ట్రపతి రోడ్డు, గుజరాతీ హైస్కూలుకు ఎదురుగ, సికింద్రాబాద్ – 500003.**




-కుమారి ఆళ్ళ కృష్ణవేణి

"వచ్చి ఎంతసేపైతే నేం? బ్రతుకు సార్థక మయింది. అది సరే, ఇంట్లో కొత్త భార్యని పెట్టుకొని ఊరట్టుకు తిరిగే అడ్డ గాడిదని ఏ మనాలిరా?"

"వదినా, పిల్లలూ కులాసాయేనా?"

"నే నడిగినదానికి సమాధానం ఏడువు! ఒక్కసారి అయిన అమ్మాయిని మా ఇంటికి తీసు కొచ్చావా? సరి! నాకు టైము లేదు. నేను ఇప్పుడు నైట్ షిఫ్టుకి వెళ్ళిపోవాలి. రేపు ఆదివారం. నీవూ, మరదలూ కలిసి ప్రొద్దుటే టిఫిన్‌కి అక్కడికి వచ్చేయండి. ఆదివారం పూర్తిగా మీరూ అక్కడే." హడావిడిగా చెప్పి వెళ్ళిపోబోయాడు.

ప్రసాదుకి భయం వేసింది. హరి ఎంత హడావిడిగా, కలుపుగోలుతనంగా మాట్లాడతాడో అంత కోపిష్టి కూడా. అతను చెప్పినట్లు వెళ్ళకపోయారా? పెద్ద ప్రళయం లేవదీస్తాడు. వెళ్ళా లంటే?

"హరీ ... ఒక్క మాటరా! అది వారం ..." అతని మాటలు పూర్తి కానేలేదు.

"సారీ రా! నో అప్పీలు. లలితమ్మా! వెళుతున్నా. పిన్నీ, బాబాయి వెళ్ళొస్తా..." హరి దూసుకుపోయాడు.

"హ ...రీ ..." ప్రసాదు కేకకి బదులుగా మోటార్ సైకిల్ స్టార్టు చేసిన చప్పుడు వినిపించింది.

ప్రసాదు తల పట్టుకొని మేడమీదికి వెళ్ళిపోయాడు.

• • •

"లలితా! నేను రెండుసార్లు పిలిచాను. అయినా, నీవు పలుకలేదు." నిరుపమ చెయ్యి లలిత భుజం మీద పడింది.

లలిత ఉలిక్కిపడి, "సారీ, నీరూ! వినిపించుకోలేదు" అందినొచ్చుకొంటూ.

"వినిపించుకోలేదనే నేను అన్నది. ఇంతకీ ఏమిటి అంత తీవ్రంగా ఆలోచిస్తున్నావ్?"

"బుర్ర అనేది ఉన్నంతకాలం ఏదో ఒకటి ఆలోచించక తప్పదు. అసలు ఆలోచించకుండా బ్రతికే మానవ ప్రాణి జడ పదార్థం అయితే తప్ప, మామూలు వాళ్ళకి కష్టం సుమా!"

"అయితే, నీవు ఆలోచించేది దేని గూర్చి?"

లలిత నిట్టూర్చి, "మనస్సుకి ఎంత దగ్గరగా వచ్చిన వాళ్ళకైనా చెప్పుకోలేని ఆలోచనలు కొన్ని ఉంటాయి సుమా!" అని నవ్వడానికి ప్రయత్నిస్తూ అంది.

నిరుపమ మరి మాట్లాడలేదు.

"ఏమిటి విశేషాలు?" లలితే తేరుకొని ప్రశ్నించింది.

"ఏమీ లేవు. నిన్ను చూడాలనిపించింది, వచ్చాను. అదీకాక, పండగకి ఒక వేళ నీవు మీ ఊరు వెళతావేమోనని . . ." ఆపివేసింది.

"నాన్నగారు వచ్చారు, నీరూ! రానని చెప్పాను. నేను ఇక్కడి నుండి కదలడం జరిగితే బహుశా ఇంక రావడం జరగ దేమో? అందుకని. . ."

"ఎప్పుడు వచ్చావే, నీరూ?" ధనమ్మగారు వచ్చారు.

"ఇప్పుడే, పెద్దమ్మా!"

"మీ లారికి ఏదో యాక్సిడెంట్ జరిగిందని విన్నాను— ఏమైంది?"

"ఎవ్వరో ముసలమ్మ, కావాలని లారీ క్రింద పడి చనిపోయింది. వాళ్ళ వాళ్ళేమో గొడవ చేశారు. ఆఖరికి మధ్యవర్తుల ద్వారా మూడు వేలకి రాజీ పడ్డారు. ఆ రెండు రోజులు నాన్న అన్నయ్యల మీదా, ఎదురు పడ్డ వారందరి మీదా విరుచుకు పడ్డారు. నిన్నటి నుండి నిద్ర పోతు న్నారు." నిరుపమ చెప్పింది.

"వ్యాపారం అన్న తరవాత ఏవో కష్ట నిష్ఠూరాలు ఉంటూనే ఉంటాయి. చిరాకు పడితే ఎలా? నిరుపమా! నీ వెలాగూ వచ్చావు కదా? మీ వదినని తీసుకుని బజారుకి వెళ్ళిరా, అమ్మా, పండగకి చీర తీసుకోండి." ధనమ్మగారు అన్నారు.

"ఇప్పుడు నాకు చీర ఎందుకండీ? కొత్త చీరలు చాలా ఉన్నాయి. అంతగా కట్టుకోవాలంటే అందులో ఒకటి కట్టుకో వచ్చు." నెమ్మదిగా అంది లలిత.

ఇంతలో "పోస్టు" అనే కేక వినిపించింది. లలిత బయటికి వెళ్ళింది. లలిత పేరు మీద మనియార్డరు వచ్చింది. "అల్లుడు, నీవూ పండగకి బట్టలు తీసుకోండి" అని లలిత తండ్రి పంపిన డబ్బు అది. అదికూడా వచ్చిన తరవాత ధనమ్మగారు అసలు ఊరుకో లేదు. పోరు పెట్టి పంపించారు. నిరుపమని కూడా ఒక చీర తీసుకోనమని డబ్బు ఇచ్చారు.

ఆటోలో కూర్చున్న తరవాత నిరుపమ అంది: "జీవితంలో బజారుకి బయలు దేరడం ఇదే మొదలు, లలితా! ఈ కుంటి దానికికూడా షికార్లు కావలసి వచ్చిందే అని అంటారని భయంగానూ, సిగ్గుగానూకూడా అంది."

"ఇందులో భయపడవలసినది, సిగ్గు పడవలసినది ఏమీ లేదు. భయం తోనూ, సిగ్గు తోనూ ఎన్నాళ్ళని ముడుచుకుని ఉండగలం? పుణ్యకాలం వచ్చే వరకూ పురుడు ఆగదు అని పెద్దల సామెతలా ఈ జీవితం ఆగదు. మనకి ఎన్ని కష్టాలు వచ్చినా, ఎప్పటి కప్పుడు వాటిని ఎదుర్కొని, ధైర్యంగా మనకి కావలసిన రీతిలో మలుచుకోవడానికి ప్రయత్నించాలి. బ్రతకడంకూడా ఒక


# వ్యయంతో కూడుకొన్న మరమ్మత్తుల ఖర్చు నుంచి తప్పించుకొనండి.

నియమంగా మూడు విధాల పనిచేసే త్రీ-ఇన్-వన్ ఆయిల్ ఉపయోగించండి.

3 IN



**త్రీ-ఇన్-వన్ ఆయిల్**

కుట్టు మిషనులు, సైకిళ్ళు, పంకాలు, తాళాలు, మడత బందులు మొదలైన అనేక గృహోపకరణాలకు నియమంగా ఆయిలు చెయ్యవలసిన అవసరం వుంటుంది. లేకపోతే అవి త్రుప్పు పట్టి పాడయిపోవడమో, మైల జమకూడడం మూలంగా సరిగ్గా పని చేయకపోవడమో జరుగుతుంది.

అన్ని ఆయిలులూ ఒకే విధంగా పని చేయవు. మూడు విధాల పని చేస్తుందేమో, త్రీ-ఇన్-వన్ ఆయిలు చాలా శ్రేష్ఠమయింది:

✓ కందెనగా పనిచేస్తుంది— యంత్ర పరికరాలు నిరాఘాటంగా పనిచేస్తాయి.

✓ శుభ్రం చేస్తుంది— పలుచగా వుంటుందేమో యంత్ర పరికరాలలో చక్కగా వ్యాపిస్తుంది. ధూళికి అవి జాం కాకుండా చూస్తుంది.

✓ త్రుప్పు పట్టనీయదు— కేవలం ఈ ఆయిలులోనే ఒక ప్రత్యేక త్రుప్పు నిరోధక పదార్థము వుంది.

మీ విలువైన గృహ పరికరాలను కాపాడుకొనేటందుకు నియమంగా సరియైన ఆయిలు వెయ్యండి— త్రీ-ఇన్-వన్ ఆయిలు.

**త్రీ-ఇన్-వన్ ఆయిల్**

యంత్ర పరికరాలకు సాటిలేని నవరక్షణ

Licenced user of TM: Geoffrey Manners & Co Ltd

ఆర్టే సుమా! అందుకనే 'లైఫ్ ఈజ్ షార్ట్, ఆర్ట్ ఈజ్ లాంగ్' అని అన్నారు''

''ఏమిటో, లలితా! నీ దగ్గర కూర్చున్నంత సేపూ భవిష్యత్తు మీద కొత్త ఆశలు చిగురిస్తాయి. కానీ, తిరిగి నా గూటి లోకి నేను వెళ్ళ గానే నా ఒంటరితనం నన్ను అమితంగా భయ పెడుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక ముందు ముందు ఎలా బతక గలనూ? చనిపోదామా అనే కోరిక కలుగుతుంది. నాన్నగారు నా మీద జాలి కొద్దీ కానీ, నా భవిష్యత్తును ఊహించి కానీ, ఆయన ఆస్తి అంతా నా పేరు మీద పెడతా నంటున్నారు. అది అందరికీ బాధగానే ఉంది. 'మగ పిల్లలకి చదువులు చెప్పించి, ఉద్యోగాలు వేయిస్తాను. ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు చేస్తాను. ఎవరి బతుకులు వాళ్ళు బతకగలరు. తనకి తానుగా కానీ, ఒకరి నీడను కానీ బతకలేనిది నిరుపమే కాబట్టి, ఆస్తి అంతా దానికే. తనకి ఎవ్వరి దగ్గర ఉండాలనిపిస్తే, వాళ్ళ దగ్గర ఉంటుంది. తన అనంతరం ఎవరికి ఇవ్వాలనిపిస్తే వాళ్ళకి ఇచ్చుకుంటుంది' అని అంటారు. అన్నయ్య వాళ్ళు బయట పడటం లేదు కానీ, వాళ్ళ కీ పద్ధతి నచ్చినట్లు లేదు.'' విచారంగా అంది నిరుపమ. ''అయితే, నీకు పెండ్లి చేయాలనే ఉద్దేశ్యమే లేదా మీ నాన్నగారికి?'' ఆశ్చర్యంగా అడిగింది లలిత.

''ముందు ఉండేది. కానీ, వచ్చేవారంతా నా వెనక వచ్చే ఆస్తి కోసం ఆశపడి వచ్చేవాళ్ళే కనపడ్డారు. అసలు ముందు నాన్నగారు సగం ఆస్తి నాకు ఇచ్చి పెండ్లి చేసి అల్లుడిని ఆయన వద్దే పెట్టుకోవా లని తలంచి ప్రయత్నించారు. కానీ, వచ్చే వాళ్ళ దురాలోచనలు వినీ వినీ విసుగెత్తి, ఆయన ఇంక ఆ ఆలోచననే మానుకున్నారు.''

''అంటే నా శ్రేమనే వారు?'' కుతూహలంగా ప్రశ్నించింది.

''ఎక్కడ ఆపమంటారు?'' ఆటో డ్రైవరు ప్రశ్నించాడు.

లలిత హోటళ్ళ దగ్గర ఆపమంది. రిక్షా ఆగిన తరవాత ఫేర్ చెల్లించి, ఇద్దరూ హోటలు లోకి దారి తీశారు. అందరూ నిరుపమ వేపు వింతగా చూడ సాగారు. నిరుపమ సిగ్గుతో చితికి పోతున్నట్లు ఫీలవ సాగింది.

''ఎంత నాగరికత పెంచుకున్నా మని డంబాచారాలు పలికినా మనలో ఈ వింత గుణాలు మాత్రం మాయం కాలేదు. అనవసరంగా నీవు బాధ పడకు, నీరూ!'' భుజం మీద చెయ్యి వేసి అని, ఫామిలీ రూము లోకి దారి తీసి అక్కడ కూర్చున్నతరవాత—''ఊఁ చెప్పు'' అంది.

నిరుపమ ముఖానికి, చేతులకి పట్టిన చెమటని పమిట చెంగుతో తుడుచు కుంది. సర్వరు మంచినీళ్ళు తీసుకొచ్చి పెట్టి, మెనూ కార్డుని లలితకి అందించాడు.

నిరుపమ గడగడా గ్లాసుడు నీళ్ళు తాగి సేద దీరింది.

పూరీ—కుర్మాకి ఆర్డరు ఇచ్చి, ''ఊఁ'' అంది.

''ఏముంది? కొంత మంది ఆస్తి వాళ్ళ పేరు మీద పెట్టమన్నారు. కొంతమంది ఆస్తిని, పిల్లని తమ వెంట పంపేయ మన్నారు. వయస్సు మళ్ళిన వాళ్ళు, పెండ్లి అయి పెళ్ళాలు బతికే ఉన్న వాళ్ళు, రికామీగా తిరిగే ప్రొఫెషనల్ రౌడీలు—ఇలా వెరైటీలుగా వచ్చారు. నాన్నగారు వాళ్ళ పద్ధతులు, మాటల తీరుచూసి భయపడిపోయారు.'' నవ్వడానికి ప్రయత్నించింది.

''లోకంలో అంతా అటువంటి దుర్మార్గులే ఉంటారని అనుకోకు, నీరూ! మంచివాళ్ళుకూడా ఉంటారు. అయితే అటువంటి వాళ్ళు మనకి తారస పడక పోవచ్చు! లేక ఆలస్యంగా తారస పడటమో జరుగుతుంది. ఇంత మాత్రానికే నీవు నిరాశ పడకూడదు.'' ఓదార్పుగా అంది లలిత.

''నాకూ ఇష్టంగా లేదులే, లలితా! తీరా చేసుకున్న తరవాత చిక్కుల్లో పడితే. . . కనీసం ఈ శాంతికూడా కరువవు తుందేమో? నీకు అనుభవం అయింది కదా!''

''ఛా! అందరి జీవితాలూ నా జీవితం లానే ఉంటాయా? నిజం చెప్పు కోవాలంటే మీ అన్నయ్యని అభినందిం చాలి'' లలిత అంది.

''వదినా! '' ఆశ్చర్యంగా విప్పారిన నేత్రాలతో చూస్తూ అంది నిరుపమ.

''అదిగో! మళ్ళీ వదినా అంటున్నావ్?'' నిష్ఠూరంగా అంది లలిత.

బంధుత్వం కన్నా స్నేహమే మనల్ని దగ్గరికి చేర్చింది, ఈ వరసలు మానేయ మని లలితే మానిపించింది.

''నీ వా మాట అన్న తరవాత ఎందుకో నా కలా పిలవాలని పించింది. నీ జీవితాన్ని ఎడారిని చేసిన అన్నయ్యని నీవు మెచ్చు కోవడం...''

నా జీవితాన్ని ఏం చేశా రన్నది తరవాత కానీ ... ఆయనలో ఉండే నిజాయితీని నిష్పక్షపాతికంగా మెచ్చు కోవాలిగా?''

''అంటే?''

''అంటే ఏముందోయ్—చాలా మంది మగాళ్ళు ఏం చేస్తారు? తల్లి కోసం తాళి కట్టి, వచ్చిన ఆడదాన్ని వదులు కోవడం ఎందుకనిఆమెనిఅనుభవిస్తూనే... బాగా లేదనో, ఏదో వంకలతో సాధిస్తూ

**నన్ను నేను మనిషిగా తీర్చిదిద్దుకో గలగడమే నా లక్ష్యం. అందులో విజయం సాధిస్తే, అన్నింటిలోను విజయం పొందినట్లే.**

—గార్ఫీల్డ్

ఆమెని నానా హింసలు పెడుతూ ఉంటారు. కానీ, ఆమె స్త్రీత్వాన్ని మాత్రం వదలరు. అటువంటి వారిని ఏమనాలి? నీచులు కిందికి రారా! భార్య అంటే ఇష్టం లేదు. కానీ. . . రాత్రి అయ్యేసరికి ఆ ఇష్టం లేని స్త్రీ శరీరం మాత్రం కావాలి! పగలు మాత్రం నా పెళ్ళాం అంటే నాకు ఇష్టం లేదని చాటుకుంటూ, ఇంకొక స్త్రీతో సరసా లాడుతూ ఆత్మ వంచన చేసుకుంటూ బతికే వాళ్ళకన్నా ఎన్నో రెట్లు నయం కదా?''

''అయితే, అన్నయ్యకి ఒక మంచిస్థానం ఉంది అన్న మాట నీ హృదయంలో.''

''ప్రపంచం అంతటా చెడ్డవారే లేరు, మంచివాళ్ళు ఉన్నారని నీకు చెప్పాలనే చెప్పాను. నీకు ఇంకో విషయం చెపుతాను, విను మా పెద్దక్క వాళ్ళ ఊరు ఒకసారి వెళ్ళాను. మా అక్కా వాళ్ళ ఇంటిలో ఒక చిన్న వాటాలో ఒక అతను ఉంటున్నాడు. అతను నీలా కాలు చిన్నప్పుడే పోయిన అమ్మాయిని ఏరి కోరి చేసుకున్నాడు. అతను తెల్లవారే లేచి పని అంతా చేసుకుని పని లోకి వెళ్ళి పోతాడు. రాత్రికి వచ్చి మిగిలిన పని—తన బట్టలు, పిల్లల బట్టలు, భార్య బట్టలు భార్య కూర్చుని ఉతికితే, అతను బావిలో నుండి నీళ్ళు తోడి పిండి ఆరవేసే వాడు. వాళ్ళది చిన్న సంసారం. ఊరికే కూర్చోవడం ఎందుకని ఆమె రోజంతా కూర్చుని పూవులు కట్టి ఓ రెండు రూపాయలు సంపాదించేది. అతను భార్యని ఎంతో ప్రేమగానే చూస్తాడు. ఆదివారం వస్తే డబ్బు ఉంటే సినిమాకి, హోటలుకి వెళతారు. లేదంటే పార్కుకి వెళతారు. 'ఇటువంటి వారికి జీవితం మీద ఆశ కలిగిస్తేనే భగవంతుడు మెచ్చుతాడమ్మా! అందుకే చేసుకున్నా. ఈమెను చేసుకున్నానని నేను ఏ నాడూ చింతించ లేదు' అని నాతో అనేవాడు. కనక నీవు నిరాశ పడవలసిన అవసరం లేదు.'' లలిత అంది.

''ఏమో, లలితా? నీవు చెప్పిన వ్యక్తి వంటి వ్యక్తి దొరకడమంటే నిజంగా భగవంతుడు ఆమెకి చేసిన అన్యాయాన్ని పూడ్చుకోవడం కోసమే సృష్టించిన వ్యక్తి అయి ఉండాలి.''

''సరే, పద. వెళదాం.'' లలిత లేచింది.

ఇద్దరూ బట్టల షాపులోకి అడుగు పెట్టారు. అక్కడి వ్యక్తిని చూసి ఒక పక్కగా నిలబడ్డారు.

''చూడండి! కాస్త చామన చాయగా పొడుగ్గా ఉండే ఆమెకి ఏ రంగు చీర డిజైను బాగుంటుందో అది చూసి ఇవ్వండి.'' సత్యప్రసాదు అంటున్నాడు.

సేల్స్ గరల్ నాలుగైదు డిజైన్సు లైటు కలరులోవి చూపించింది. అందులో గులాబీ రంగుది ఎంపిక చేసి పాక్ చేయించుకుని డబ్బు పే చేసి తల వంచుకుని వెళ్ళిపోయాడు. అతను బయట పడేవరకూ ఇద్దరూ ఊపిరి తీయడానికికూడా భయపడినట్లు శిలా ప్రతిమల్లా ఉండి పోయారు.

లలిత మనస్సు వికలమై పోయింది. ఆ చీర 'ఆమె' కోసం కొని ఉంటారు. ఆమెకూడా హిందూ పండుగలని చేస్తుందా? ఎంత ప్రేమ! ఎంత అదృష్టవంతురాలు!

గుండెలో కలుక్కుమంది బాధ.

తనకి తెలిసిన విషయమేగా? అతను తనతో నిష్పక్షపాతంగా చెప్పిన దేగా? అతను తనకి ఇష్టమైన వ్యక్తికి పండగకి చీర తీసుకుని వెళుతున్నాడు. అన్నీ తెలిసిన వ్యక్తి ఈ తప్పటడుగు ఎందుకు వేయాలి? ఇంకో నాలుగు రోజులు పట్టుదలగా ఉంటే ఆ తల్లి దండ్రులే ఒప్పుకునే వారుగా?

లలిత కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

''లలితా!'' నిరుపమ జాలిగా పిలిచింది.

''నీరూ! వెళ్ళిపోదాం, రా!'' వడి వడిగా షాపు మెట్లు దిగింది. చేసేది లేక నిరుపమ లలితని అతి కష్టం మీద అనుసరించింది.

* * *

ధనమ్మగారు ఈ రోజు వంటా వార్పూ తనే చూచుకున్నారు. పని పూర్తి అయింది. వీళ్ళిద్దరి రాక కోసం ఎదురు చూస్తూ వరండాలోనే కూర్చున్నారు. లలిత ఆటో దిగి ఎటూ చూడకుండా తన గదిలోకి వెళ్ళిపోయింది. ధనమ్మగారు విస్తుపోయారు. నిరుపమ నిదానంగా వచ్చి జరిగిన విషయాలు చెప్పింది. ధనమ్మగారు అవాక్కయి నిలబడి తరవాత చాలా సేపు అక్కడే కూర్చుండి పోయారు. నిరుపమ అదే ఆటోలో వాళ్ళ ఇంటికి వెళ్ళిపోయింది.

చాలా ప్రొద్దు పోయిన తరవాత సత్యప్రసాదు వచ్చాడు. వరండాలోకి వచ్చిన తరవాత అక్కడో మనిషి ఉన్నట్లు

# చీకటి వెలుగులు

కుమారి అళ్ళ కృష్ణవేణి

(క్రిందటి సంచిక తరువాయి)

"అన్నట్టు అడుగుదామనుకొంటూనే మరిచిపోతున్నా, లలితా! నీవు, ఈ భారతనారీ పతిదేవులు కలిసి ఎప్పుడూ తిరిగినట్లే కనబడరేం?"

"మేము మీ కెవ్వరికీ కనబడేటట్లు తిరగం."

"అదేం పాపం!" జాలి చూపిస్తున్నట్టు అన్నాడు.

"దిష్టి తగులుతుందని." బింకంగా అంది.

"అయ్యో పాపం! ఎంత కష్టం వచ్చింది! అయితే, మరి ఎవ్వరికి కనబడకుండా ఎలా తిరుగుతున్నా రర్రా!" శ్రీనివాసుకి నవ్వులాటగా ఉంది. అసలు ఇప్పుడే కాదు, చాలాసార్లు శ్రీనివాసు లలితని సత్యప్రసాదు పేరుమీద ఏడిపిస్తూనే ఉంటాడు. లలిత ద్వంద్వార్థం వచ్చేలా సమాధానం ఇస్తూనే ఉంటుంది. అటువంటి సంభాషణలలో నిరుపమ పాల్గొనదు సరికదా గంభీరంగా కూర్చుంటుంది. నిజంగా లలిత చాలా గొప్పవ్యక్తి. గుండెలో అగ్ని గుండాలని మండించుకొంటూ, పైకి అలా నవ్వుతూ తిరగడం ఎవ్వరి తరం? అదే నిరుపమ ఆశ్చర్యం.

"లలితా! నేను నిన్ను ఏడిపించడం నిరుపమ గారికి ఇష్టం లేదేమో? ముభావంగా ఉండిపోతారు." నిష్ఠూరంగా అన్నాడు.

"అబ్బే, అదేంలేదు." తొందరగా అంది నిరుపమ.

"మరి మీరు నవ్వరేం?"

"నవ్వు నాలుగు విధాల చేటు. మువ్వు నవ్వడం వేరు. తను నవ్వడం వేరు. నువ్వు అన్నయ్యవి కాబట్టి ఏమన్నా తప్పు పట్టించుకోను. తను నవ్వితే .. తప్పులు పడతా." లలిత అందుకొని అంది.

"పెండ్లి అయిన తరవాత నీవు బాగా మాటలు నేర్చావు, లలితా!" శ్రీనివాసు.

"పరిస్థితులే మనుష్యుల్ని ఎదగనిస్తాయి." లలిత గంభీరంగా అంది.

"సరే! ఈ మాటలన్నీ ఎందుకుగానీ, మీ ఊరిలో 'మజబూర్' అనే హిందీ సినిమా ఆడుతోంది—తెలుసా?" ప్రశ్నించాడు.

"తెలుసు. ఏం?"

"దాని రచయితలకి ఆ సినిమా విడుదల అయిన తరవాత బాగా డిమాండ్ పెరిగిందట. రెండు సంవత్సరాలు వెయిట్ చేస్తే వాళ్ళు పది లక్షల రూపాయలకి స్టోరీ ఇస్తారట ... అందువలన ..."

"పదివేలు ఇస్తే అంతకన్నా మంచి స్టోరీలని నేను ఇస్తాను. పది రోజుల టైము చాలు." హఠాత్తుగా నిరుపమ అంది.

"వాట్! మీరు కథలు వ్రాస్తారా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఆంధ్రప్రదేశ్‌లో అమ్మాయి కథలు వ్రాస్తుందంటే ఆశ్చర్యపోయిన వాడివి నీ ఒక్కడివే. పేపరులో నీ పేరు వేయించాలి. వ్రాయడం లేదంటే ఆశ్చర్య పోవాలి గానీ ... ఈ మధ్య కార్టూన్సు నీవు చూడటం లేదా? ఆంధ్రప్రదేశ్ రచయిత్రుల మీదే విరివిగా పడుతున్నాయి." లలిత అంది.

"సారీ! నాకు నిజంగా కథలు వ్రాయడం రాదు. మీ రనవసరంగా ప్రాణాలు తీసుకోకండి! నేను అలా ఎందుకన్నానంటే ... ఆ స్టోరీలో గొప్పతనం లేకపోవడం వలన." నిరుపమ అంది.

"ఏమిటి! ఆ స్టోరీలో కొత్తదనం లేదా?"

"లేదు, లేదూ, ముమ్మాటికి లేదు. నా చిన్నప్పు డెప్పుడో నేను ఒకసారి ఒక డిటెక్టివ్ నవల చదివాను. దానిపేరు: 'నేను చావను' అని. దాని కాపీలా అనిపించింది. అంతో ఇంతో మార్పులు చేర్పులు ఉంటాయనుకో!" నిరుపమ అంది.

శ్రీనివాసు నెత్తిమీద చేతులు పెట్టుకొని, "ఈ ఆంధ్రదేశంలో ఆడవారితో వాదనకి దిగి గెలవగలమా? అమ్మా తల్లులూ! తప్పైపోయింది. వాళ్ళు ఎన్ని లక్షలకి అమ్ముకొంటే ఎవడికి కావాలి గానీ, మీ రిద్దరూ ఆ సినిమాకి వస్తారా! అని అడుగుతున్నాను."

నిరుపమ చప్పున తల వంచేసుకొంది. లలిత కొన్ని క్షణాలు మౌనంగా ఉండి, "మా అత్తగారిని అడుగుతాను. వెళ్ళమంటే వస్తాం" అంది.

"దేవుడు నా యందు ఉండి, ఆమె నోట 'సరే' అని పలికిస్తాడులే." ఉత్సాహంగా అన్నాడు.

• • •

"సూరయ్యా! సూరయ్యా!" గట్టిగ కేక వేశాడు సత్యప్రసాదు.

"వస్తున్నా, బాబూ!" వ్యానుసూరయ్య పరుగెత్తుకొని వచ్చాడు.

"టీ తీసుకురా!" అంటూ డబ్బు కొరకు జేబులో చెయ్యి పెట్టాడు. బొత్తిగా కాగితాలు తగిలాయి. తీసి చూశాడు. నోట్ల మధ్య ఏవో కాగితాలు— తను పెట్టినవి కావు. రూపాయి తీసి సూరయ్య చేతిలో పెట్టి ఆ కాగితాలు ఏమిటా అని మడతవిప్పాడు.

"బంగారంలాంటి బాబుగారు! రోజు రోజుకి పాడైపోతున్నారు." సణుక్కుంటూ సూరయ్య వెళ్ళిపోయాడు.

"సత్యప్రసాదు గారికి,

మన పెండ్లి అయి ఏడాది కావస్తోంది. ఈ పన్నెండు నెలలు నేను రాత్రింబవళ్ళు ఆలోచించాను — భవిష్యత్తు ఏమిటా అని. ఆఖరికి ఒక నిశ్చయానికి వచ్చాను. మీకు ఎదుటపడి చెప్పలేక, ఈ లెటరు ద్వారా తెలియపరుస్తున్నాను. అన్ని విధాల అమిరితే ఆడదాని బ్రతుకు అందమైనదే గానీ, ఏమాత్రం వంకర వచ్చినా అస్తవ్యస్తం అయిపోతుంది. ఆడదై పుట్టేకన్నా అడవిలో మానై పుట్టడం మేలు అనే సామెత ఈ దేశంలో చాలా మంది స్త్రీలకి అనిపిస్తూ ఉంటుంది. అంత దౌర్భాగ్యపు బ్రతుకు. పెండ్లి కాలేదనుకోండి, అదో డిస్ క్వాలిఫికేషన్ క్రింద చూస్తారు. అయిన తరవాత ఆ మొగుడుతో నానా బాధలూ పడుతూ ఉంటే మెచ్చుకొంటారు. బాధలు పెడుతున్నాడు కదా అని తెగించి బయటికి వచ్చిందనుకోండి— బరితెగించిన ఆడది అని అనడమే కాకుండా ఈ సంఘంలో పురుషులు ఆడకుక్కని చేయాలని చూస్తారు. సుఖపడుతున్నదనుకోండి — మొగుడిని పెయ్యగాడిని చేసి ఆడిస్తోంది అని అంటారు. అందుకే అన్నారు కాబోలు ముల్లు—ఆకు కథ.

అయితే, ఇప్పుడు నేనేం చెయ్యాలి? తెగించి బయటికి వెళ్ళాలా? వెళ్ళగలను. సంఘాన్ని ఎదిరించ బ్రతకగలను. అలా కాదూ — ఇలాగే ఒదిగి ఓర్చి మీ ఇంటిలోనే ఉండాలన్నా ... రెంటిలో ఏదో ఒకటి చేయాలన్నా ఒక ఆలంబన అంటూ ఉండాలి కదా?! ఏ ఆశా ఆలంబనా లేకుండా ఎన్నాళ్ళని బ్రతకగలను? అందుకని ... నేను నిజంగా చెబుతున్నాను — మిమ్మల్ని నా వేపు తిప్పుకోవాలనే గానీ, మీ జీవితంలో స్థిరపడాలని గానీ, మీ సౌఖ్యాలకి అడ్డుపడాలని గానీ నాకు మనస్ఫూర్తిగా లేదు. నేను కేవలం ..,కోరేది ... నాకో భవిష్యత్తు చూపించమని. అది ... నన్ను ... నేను తల్లిని కావాలనుకొంటున్నాను. దానికి ప్రతిఫలంగా మీకు విడాకులు ఇమ్మన్నా ఇస్తాను. ఎందుకంటె మీరు, మీరు కోరుకున్న వ్యక్తిని చట్టరీత్యా నిరాటంకంగా పొందవచ్చు. నాకే దురుద్దేశం లేదు. ఈ ఒక్క కోరికా మన్నించండి.

ఇట్లు,

—లలిత."

సత్యప్రసాదు బాధగా కళ్ళు మూసుకొన్నాడు. కణతలు అదురుతున్నాయి.

"బాబూ!" సూరయ్య వచ్చాడు.

కళ్ళు తెరవకుండానే — "అక్కడ పెట్టి వెళ్ళు" అన్నాడు. సూరయ్య ఫ్లాస్క్, కప్పు టేబుల్ మీద పెట్టి వెళ్ళిపోయాడు.

• • •

"మీ వంకీల జుట్టును ఎదురుగా వేసుకొంటే చాలా బాగుంటుంది. మీ రెందు కలా జడని బిగుతుగా వేసుకొంటారు?" శ్రీనివాసు నిరుపమ వంకీల జుట్టు వేపు చూస్తూ అన్నాడు.

"ఎలా వేసుకొంటే ఏం లెండి! నా వంటి వారికి ఎలా ఉన్నా ఒకటే ... ఇదిగో, నేను రాణిని వేశాను. మీరు ముక్కని ఎత్తండి" అంది నిరుపమ.

"నిజం చెప్పారు. మీ వంటి సౌందర్యవతులు ఎలా ఉన్నా అందంగానే ఉంటారు. నాదే పొరపాటు. రాణిని వేశారా? రాణి ఎప్పుడూ రాజా పక్కను ఉంటేనే అందం. అందుకు రాణిని నేను సొంతం చేసుకొంటాను." శ్రీనివాసు అన్నాడు.

నిరుపమ మాటి మాటికి గుమ్మం వేపు చూడసాగింది. "టీ చేసి తీసుకొస్తాను, మీ రిద్దరూ ఆడుతూ ఉండండి" అని లలిత వెళ్ళిపోయింది. నిరుపమకి భయం భయంగా ఉంది.

"మీవి నిజంగా మీన నేత్రాలు. ఆ కళ్ళకి కాటుక పెడితే..," చేతిలో




కూర్చుని నిరుపమ ఏడుపు చూసి, కీడు శంకించి, "నిరూ! ఏమైంది, లలిత ఏమని వ్రాసింది?" అని గాభరాగా అడిగారు.

"ఏమని వ్రాస్తుంది? ఏమీ వ్రాయదు. తిట్టదు, ఒకరిని నిందించదు. అదే తనలో ఉన్న గొప్పతనం. నా అన్న వలన ఆమె బ్రతుకు ఎడారి అయినా, తన అన్న ద్వారా నా బ్రతుకుని నందనవనం చేస్తోంది. ఇంతకన్నా పెద్ద శిక్ష మనకి ఇంకొకటి లేదు, పెద్దనాన్నా!" వెక్కివెక్కి ఏడ్చింది.

• •

నిరుపమ పెండ్లి నిశ్చయమైంది. ఈ తెల్లవారుజామున పెండ్లి వారు దిగుతారు. నిరుపమ లలితని రమ్మనమని మరీ మరీ వ్రాసింది. పెండ్లివారిని తీసుకుని రావడానికి నిరుపమ అన్నయ్య కృష్ణప్రసాదుతోబాటు సత్యప్రసాదు బయలుదేరాడు. రైలు వచ్చింది. ఒక కంపార్టుమెంటునిండా పెండ్లివారు ఉన్నారు. ముందు శ్రీనివాసు దిగి సత్యప్రసాదుతో కరచాలనం చేశాడు. ఒక్కొక్కరే దిగుతున్నారు. సత్యప్రసాదు ఆత్రంగా చూడసాగాడు. కంపార్టుమెంటు ఖాళీ అయింది. అంతా పాడా విడిగా ఉంది. ఆశ చావక సత్యప్రసాదు సామాను వంకతో కంపార్టుమెంటులోకి ఎక్కాడు. చెత్తా చెదారంతో అసహ్యంగా ఉంది. ఏదో ఆశ, అనుమానం— లావేటరీ తలుపులు తోసి చూశాడు. గప్పున గబ్బువాసన కొట్టింది. నీరసంగా క్రిందికి దిగాడు.

లలిత అన్నగార్ని, తండ్రి సత్యప్రసాదు వద్ద కొచ్చి ఏదేదో చెప్పసాగారు. అతనికి ఒక ముక్కా అర్థం కావడం లేదు. ఆఖరికి సత్యప్రసాదే— "లలిత ఎందుకు రాలేదు?" అన్నాడు.

"మీ వాళ్ళకి కోపం వస్తుందేమో, రమ్మని అన్నాం. రానని మొండికేసింది" అని వాళ్ళన్నారు.

"ఇప్పుడు ఏలూరు వెళ్ళడానికి ట్రెయిన్లు ఉన్నాయా?" ఆత్రంగా ప్రశ్నించాడు. వాళ్ళు ఒకరి ముఖాలు ఒకరు చూసుకొన్నారు.

మైకులో అనౌన్సర్ అరుస్తోంది— "నాలుగవ నంబరు ప్లాటుఫారం మీద ఉన్న హౌరా ఎక్స్‌ప్రెస్ ఇంక కొన్ని క్షణాల్లో బయలుదేరబోతోంది" అని.

అంతే వేగంగా రైలు కట్టకి అడ్డం పడి పరుగెత్తాడు సత్యప్రసాదు.

• • •

సంధ్య చీకటి నలుమూలల నెమ్మది నెమ్మదిగా అలుముకొంటూంది. మంచం మీద పడుకొని నవల చదువుతున్న లలితకి అక్షరాలు నెమ్మది నెమ్మదిగా మసకబారుతున్నాయి. లేచి లైటు వేసుకోవాలంటే బద్ధకంగా ఉంది. చదవకుండా ఊరికే ఉండాలంటే మనస్సు పరిపరి విధాల పోతూంది. నిరుపమ ఎంత బాధ పడిందో! అత్తగారు, మామగారు ఎంత వ్యధ చెందుతున్నారో! అయినా, ఇక వాళ్ళతో తనకేం పని? ఇంట్లోవాళ్ళకి ఇంకా ఏమీ చెప్పలేదు. ఈవేళో రేపో బయటపడక తప్పదు. కడుపుతో ఉన్నమ్మ కనక మానదు: అన్నట్లు ఒక విషయం ఎన్నాళ్ళని దాచగలం? వదిన చంటిబిడ్డ తల్లి అని అమ్మ ఇంటిలో ఉండిపోతానంటే 'నే నుంటాలే. నీవు వెళ్ళమ్మా' అని తల్లిని పంపించింది. 'నీవు రాకపోతే మీ అత్తా మామలు ఏమంటారో?' అంటే నాకు ఇంకా నాలుగు రోజులు ఉండాలని ఉంది, ఇప్పుడు వస్తే రానివ్వరు అని సర్ది చెప్పింది. కానీ, ఇలా ఎన్నాళ్ళు?

ఒంటిమీద బరువైన చల్లని శరీరం పడింది. లలిత అరవబోయింది. "లలితా! భయపడకు. నేను పవిత్ర భారత నారీ పతిదేవుణ్ణి— సత్యప్రసాదుని." లలిత విదిలించుకోబోయింది. అతని చేతులు ఆమెను ఇంకా గట్టిగా చుట్టివేశాయి.

"లలితా! నేను చెప్పేదంతా వినే వరకూ నీకు ఈ శిక్ష తప్పదు. విన్న తరవాత నీవు నాకే శిక్ష విధించినా స్వీకరిస్తాను. లలితా! మీ ఆడవాళ్ళు ముందు జీవితాన్ని గూర్చి ఆలోచిస్తారు. మేము యవ్వనం గూర్చి మాత్రమే ఆలోచిస్తాము. అదే ఇద్దరి మధ్య వత్యాసం. నేను మెర్సీని ఇష్టపడ్డాను. ఎందుకు ఇష్టపడ్డానంటే దానికి అర్థం లేదు. తన స్థానంలో నువ్వు ఉన్నా, మరెవ్వరైనా అంతే జరిగేది. ఎందుకంటే మా ఆఫీసు కంతటికి తనొక్కతే లేడీ టైపిస్టు. ఆ అమ్మాయితో మాట్లాడాలని మా వాళ్ళందరికీ మహా ఉబలాటంగా ఉండేది. నేనూ అదే దోవన వెళ్ళాను. అంతకు మించి వెళ్ళాను. అదే ప్రేమ అనుకొన్నాను. పెండ్లి చేసుకొంటానన్నాను. అందుకని ఆమె నాతో చనువుగా తిరిగింది. తప్పు నాదే. అమ్మావాళ్ళ కన్నీటికి, బెదిరింపులకి లొంగిపోయి నీ మెడలో తాళి కట్టాను. కానీ, ఆకర్షణ అటే ఉంది. అందుకని నీతో అలా అన్నాను. కానీ, ఆమె నా కళ్ళు తెరిపించింది అనేకన్నా నా మొహాన పేడనీళ్ళు కొట్టింది అంటే బాగుంటుంది. ఇటు నీతోనూ కొట్టించుకొన్నాను. అటు ఆవిడతోనూ కొట్టించుకొన్న తరవాత ఏ మొహం పెట్టుకొని నీ దగ్గరికి రాను? అలానే మథనపడ్డాను ఈ సంవత్సరం అంతాను. నిన్ను చూస్తూ నోరు చప్పరిస్తూ గడిపాను. ఆ రోజు హరి వాళ్ళ ఇంటి కెళ్ళినప్పుడు నా శరీరం, మనస్సు ఎలా ఎదురు తిరిగాయో నీ కెలా చెప్పను? ఆ తరవాత నీవు ఆ లెటరు వ్రాశావు. నాకు నిన్ను చేరుకోవడానికి మంచి అవకాశం వచ్చిందని సంబరపడ్డాను. అప్పుడే నీకు జరిగినదంతా చెప్పాలనుకొన్నాను. ఏ విధంగా మొదలుపెడితే బాగుంటుందో అని ఆలోచిస్తూ నిలబడిపోయాను. నా ఈ ఆలస్యాన్ని నీవు నిరాదరణగా భావించి వెళ్ళిపోయావు. తరవాత రాత్రంతా ఎంత బాధపడ్డానో చెప్పలేను. అప్పుడే కూర్చుని అంతా విపులంగా నీకు లెటరు వ్రాశాను. కానీ, దురదృష్టం నాది కాబట్టి నీవు ఇంటిలోనుండే వెళ్ళిపోయావు. తరవాత ఇక్కడికి రావాలన్నా, లెటరు పోస్టు చేయాలన్నా భయంవేసింది. నిరుపమ పెండ్లిమీద ఎన్నో ఆశలు పెట్టుకొన్నాను. కానీ, నీవు రాలేదు. ఇక నేను జాప్యం చేస్తే చేజేతులా నా జీవితమంతా పాడుచేసుకొన్నట్లు అవుతుందని పరుగెత్తుకొచ్చాను. లలితా! చావుకి తెగించివచ్చాను. ఈ తప్పే ఆడది చేస్తే క్షమార్పణ ఉంటుందా? అని నన్ను ప్రశ్నించకు. నన్ను క్షమించు. నన్ను క్షమిస్తే నీ చేతులు నా మెడచుట్టూ వెయ్యి. ఇన్నాళ్ళూ ఈ గదిలో చీకటి ఉన్నట్లు చీకట్లో బ్రతికాము. ఇప్పుడు లైటువేసి ఈ గదిని వెలుగుతో నింపినట్లే మన జీవితమంతా వెలుగుతో నింపుకొందాం. నీవు క్షమించకపోతే ఇలానే వెళ్ళిపోతాను. బ్రతికిమాత్రం ..."

లలిత తన చేతులను పూలహారంలా అతని మెడచుట్టూ వేసి, "స్త్రీది అమృత హృదయం కాబట్టి మీ మగాళ్ళు ఎన్ని తప్పులు చేసినా వాళ్ళకి ముందు జీవితం ఉంటున్నది. మీ పురుషులది రాక్షస మనస్తత్వం కాబట్టే స్త్రీకి ముందు మనుగడ లేకుండా పోతోంది" అంది నిర్వికారంగా.

"లలితా డియర్! అవేవీ నా తలకి ఎక్కవు. నీవు నన్ను క్షమించావు. నాకంతే చాలు" అని లేచి గోడని తడిమి స్విచ్ నొక్కాడు.

"చీకటి పారిపోయి మన జీవితాలలోకి వెలుగు వచ్చింది, లలితా" అన్నాడు, చిన్న పిల్లాడిలా సంబరపడిపోతూ.

(సమాప్తం)